పచ్చళ్లు అమ్ముతూ ప్రచారం చేస్తున్న
రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మిశ్రీ

ప్రచారంలో పాల్గొన్న నార్సింగి మున్సిపల్
చైర్‌పర్సన్ రేఖయాదగిరి, మాజీ ఎంపీటీసీ నాగేశ్‌యాదవ్

ఇంటింటికీ ప్రచారం చేస్తున్న సమన్వయకర్త
తలారి మల్లేశ్ ముదిరాజ్, బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి

ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించుకుంటాం

- అభివృద్ధి సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష
- మణికొండ, నార్సింగిలో జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మణికొండ,నవంబర్ 7: బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమనే విషయాన్ని ప్రజలు గుర్తించారని కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని చెప్పిన ప్రజలు నమ్మేస్థితిలో లేరని మణికొండ,నార్సింగి మున్సిపాలిటీల సమన్వయకర్త తలారి మల్లేశ్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మణికొండ,నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, నరసింహ, రాష్ట్ర నాయకులు కొణతం లక్ష్మణ్‌గౌడ్, నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డిలతో కలిసి ఆయన రెండు మున్సిపాలిటీలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మిశ్రీ, నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖయాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, పార్టీ అధ్యక్షుడు నరసింహ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్‌యాదవ్, మణికొండ మున్సిపాలిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు రూపారెడ్డి, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు అరికె మల్లేశ్, రాముయాదవ్, విశ్వనాథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

అత్తాపూర్ నవంబర్ 7: బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ, అభివృద్ధిని కొనసాగించేందుకు ఓటర్లంతా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరామ్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని సాయినగర్ బస్తీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చెరుకు అమరేందర్, వనం మోహన్‌రెడ్డి, కొమ్ము నర్సింహ, యాదయ్య, బాలపోచయ్య, రవిగౌడ్, శివకుమార్, సంతోష్, మల్లేశ్, శ్రీనివాస్‌గౌడ్, రాజురెడ్డి, సత్యనారాయణగౌడ్, భరత్, మహేశ్‌ముదిరాజ్, జైహింద్‌రెడ్డి, శంకర్, నర్సింగ్ పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్ఎస్‌ను తీసుకువెళ్తున్నాం...

గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలను తీసుకువెళ్లి గతంలో చేసిన అభివృద్ధితో పాటు అధికారంలోకి వచ్చిన తరువాత చేసే సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల సురేందర్‌రెడ్డి, మిద్దెల సురేశ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో శేఖర్, శ్రీధర్, రవి, మహేశ్, కపిల్, మనీశ్ ఉన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

శంషాబాద్ రూరల్, నవంబర్ 7 : మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. మంగళవారం శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ జాంగీర్‌ఖాన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌టీపీకి చెందిన అయూబ్ హుస్సేన్, ఇర్ఫాన్‌ఖాన్, మహ్మద్ బాబా, సాధిక్ హుస్సేన్, అక్బర్,నవాజ్, ఆరీఫ్, ఫయాజ్‌లతో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గణేశ్‌గుప్త, శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మా రెడ్డి,నార్సింగి మార్కెట్ చైర్మన్ వెంకటేశ్ గౌడ్,తాజ్‌బాబా. అంజాద్, రఫీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న శంషాబాద్ మున్సిపాలిటీ మైనార్టీలు

గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

గ్రామాల అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు మద్దతుగా మంగళవారం మండలంలోని రషీద్‌గూడ, చిన్నగోల్కొండ గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, జడ్పీటీసీ తన్విరాజు,నీరటి రాజుముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్లు దవాణాకర్‌గౌడ్, బుర్కుంట సతీశ్, మంచర్ల మోహన్‌రావు, గ్రామ సర్పంచ్ పద్మావతిరెడ్డి, ఉప సర్పంచ్ భిక్షపతియాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సార జంగయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన పార్టీని ఆశీర్వదించండి

బండ్లగూడ, నవంబర్ 7 : అభివృద్ధే తన లక్ష్యంగా పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్, డాక్టర్స్ కాలనీ, నర్సారెడ్డి కాలనీ, తదితర కాలనీలలో పర్యటించి ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధి చేసి నోళ్లు మూయించారు..

మైలార్‌దేవ్‌పల్లి నవంబర్ 5: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అప్పుల ఊబిలో కురుకుపోయి ఇబ్బందులు పడతారన్న వారికి సీఎం కేసీఆర్ అభివృద్ధి చేసి చూపెట్టి వారి నోళ్లు మూయించారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో మధుబన్ కాలనీలో మంగళవారం ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.

మణికొండ, నవంబర్ 7: రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ సమన్వయ కర్త తలారి మల్లేశ్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీరాములు అన్నారు.

మణికొండ, నవంబర్ 7: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాటుపడుతున్న బీఆర్ఎస్‌కు ప్రజలు మరో అవకాశం కల్పించనున్నారని, నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్ అన్నారు. పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఇంటింటికీ ప్రచారంలో బీఆర్ఎస్ కరపత్రాలను అందజేస్తున్న
మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్

సాయినగర్‌లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు
అందించి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

మణికొండలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

పలు పార్టీల నాయకులకు కండువాలు కప్పి
ఆహ్వానిస్తున్న నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్

పూరీలు చేస్తూ ప్రచారం చేస్తున్న నార్సింగి మార్కెట్
కమిటీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి,
మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్

చిన్నగోల్కొండ సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు చంద్రారెడ్డి

పద్మశ్రీహిల్స్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

ఓటు హక్కును వినియోగించుకోవాలి

శంషాబాద్ రూరల్, నవంబర్ 7 : ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తెలిపారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలపునిచ్చారు. ఎన్నికల కమిషన్ సూచన మేరకు ఓటు హక్కుపై ర్యాలి నిర్వహించిన్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యానిక పూనాది ఓటుగా వారు వివరించారు. ప్రతి పౌరుడు వారి ఓటును వినియోగించుకొవాలని సూచించారు. కార్యక్రమంలో బండ్లగూడ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర,శంషాబాద్ మున్సిపాలిటీ నగరదిపికలు పాల్గొన్నారు.

సుధాకర్‌కు సన్మానం

వ్యవసాయ యూనివర్సి, నవంబర్ 01: రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యక్ష, పరోక్షంగా మేధావుల ఆలోచన అవసరమని, ప్రస్తుత పరిస్థితులలో వారి మేధస్సుకు పదును చెప్పాల్సిన అవసరం ఎంతో ఉందని జర్నలిస్టు సంఘాల సీనియర్ నేతలు భీమయ్య, దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో నిర్వహించిన పీజేటీఎస్ఏయూ పీఆర్ఓ సుధాకర్ పీహెచ్‌డీ పట్టా పొందిన సందర్భంగా ఆయనను పలువురు జర్నలిస్టులు సన్మానించారు.